




# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

శనివారం 03-05-2025 పేజీలు : 11


### విద్యార్థులు చదువుతో పాటు
# సంస్కారం నేర్చుకోవాలి

- అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి
- విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- పంచాయతీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో విద్యా,వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని,విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభ్యసించాలని అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవతరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐటిడిఏ పిఒ చిత్రామిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ఇంటర్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని కోరారు.

మిగతా 8లో...

### మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో
# రెవెన్యూ సదస్సుల నిర్వహణ..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి




వరంగల్ బ్యూరో, మే 02 (ప్రజాజ్యోతి)::

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు.

మిగతా 4లో...

# అకాల వర్షం.. అపార నష్టం..

- కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- లారీల కొరత కారణంగా పేరకపోయినా ధాన్యం రాశులు
- ఆందోళనలో పలు గ్రామాల అన్నదాతలు



5 లో..

# పల్లె పల్లెనా జై భీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి

**ప్రతి ఊరులో జెండా పండుగ చేయాలి**

**ప్రతి గ్రామంలో పార్టీ గద్దెల ఉండేలా చూడాలి**

**మంగపేట మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య**

**మంగపేట మండలం మే 02 ప్రజాజ్యోతి**

రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఢ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిధిగా జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య హాజరై అనంతరం మాట్లాడుతూ ఇవ్వాళ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని భారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు ఈ దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో వాడ వాడనా పల్లె పల్లెనా బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై



బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత మన ప్రజా ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి %ఢ% సంక్షేమ పథకాలు మహాలక్ష్మి తో ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలు పెంపు, గృహ జ్యోతి పథకం నుండి 200 యూనిట్ల ఉచిత సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గుడులేని నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లు, రికార్డ్ స్థాయి లో ఉద్యోగ భర్తీలు, రాజీవ్ యువ వికాసం తో నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వరి సాగుకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, బీసీ రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణ, ఇలా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజలకు భలంగా వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు అందరు హాజరు అయ్యి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని అన్నారు.

# పౌరహక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**కుల వివక్ష చూపెట్టవద్దు**

**ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన. తాసిల్దార్ శ్రీనివాస్**

**రాయపర్తి, మే 2 ,ప్రజా జ్యోతి**

పౌర హక్కులకు భంగం కలిగించే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాయపర్తి తాసిల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలో ని కొత్తూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో తాసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ జస్టిస్ పున్నమయ్య కమిషన్ సిఫారసుల మేరకు ప్రతి నెల 30వ తేదీ న ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు . ఇటీవల కొత్తూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా జరిగిన ఘటన దృష్ట్యా గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్న దని అన్నారు. మనుషులంతా సమానమేనని కుల వివక్ష చూప రాదని అన్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కిషన్, వర్ధన్నపేట సీఐ, రాయపర్తి ఎస్సై శ్రవణ్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయకులు కందికట్ల విజయ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కిషన్ మాట్లాడుతూ మనుషులంతా సమానమేనని కుల వివక్షను సభ్య సమాజం హర్షించదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. వర్ధన్నపేట సిఐ మాట్లాడుతూ కుల వివక్ష చూపరాధని మానవులంతా ఒకటేనని ఖురాన్ ,బైబిల్, భగవద్గీత, తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కూడా




అంతే పవిత్రమైనదని అన్నారు. కుల వివక్షను చూపెట్టే వారిపై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అనంతరం రాయపర్తి ఎస్ఐ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మనుషులంతా సమానమేనని కుల వివక్ష చూపెట్టే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ప్రజలందరి మధ్య మంచి మానవతా సంబంధాలు పెంపొందించుకోవాలని అన్నారు. కులాంతర వివాహాలను అర్థం చేసుకోవాలని అన్నారు. ఎస్ సి ఎస్ టి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయకులు కందికట్ల విజయ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం పరిస్థితులు నేడు లేవని గ్రామంలో అన్ని కులాలు మతాలు కలిసిమెలిసి ఉంటున్నాయని అన్నారు. గత ప్రభుత్వం గ్రామంలో 6.36 భూమిని నిర్మించుకోవడం కోసం భూమిని ఇచ్చి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భూమిలో నీరు నిలవడం వలన ఎస్సీలకు కోర్టు భూమి హక్కు కలదని వారు పట్టాలు ఇచ్చారని అన్నారు. ముదిరాజులకు చేపలు పట్టుటకు హక్కులు కల్పించారన్నారు. అప్పటినుండి ఇరుకులస్తులకు ముదిరాజులకు ఎస్సీలకు మధ్య విభేదాలు ఏర్పడ్డాయి అన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని కుల వివక్షను పారబోలాలని కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్ ఏఆర్ఐ సంధ్యారాణి ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి పదవి బాధ్యతలు స్వీకరించిన వీరభద్రయ్య.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 2.**

జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న నారాయణ రావు ఏప్రిల్ 30వ తేదీన పదవి విరమణ చేయగా, ఆయన స్థానంలో డివిజనల్ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న వీరభద్రయ్య పూర్తి అదనపు బాధ్యత లు అప్పగించారు. నూతన జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రయ్య గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాద పూర్వకంగా



కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పంచాయతీలో శుభ్రత కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవ్వాలని సూచించారు.

## బీసీ సంక్షేమ శాఖ అధికారినికి ఆత్మీయ వీడ్కోలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 2.**

బీసీ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న టి.శైలజ ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు సంఘాల



అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై బి.సి సంక్షేమ శాఖ. అధికారి శైలజ దంపతులను శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ఏర్పాటు నుండి అధికారిని శైలజ బి సి సంక్షేమ శాఖ తో పాటు పలు శాఖల లో అదనపు బాధ్యతలను సైతం విజయ వంతంగా నిర్వర్తించారని తెలిపారు. నిబద్ధతకు మారూ పేరుగా ప్రభుత్వం పథకాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తూ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని ప్రశంసించారు. జిల్లా లో అందరి మన్నలను పొందుతూ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించిన అధికారిని శైలజ ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.రాష్ట్ర గెజిటెడ్ సంఘం, కేంద్ర కమిటీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ సంఘం అధ్యక్షులుగా శైలజ సేవలు అందించారని అన్నారు. ఉద్యోగిగా తన ప్రయాణంలో ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని శైలజ కు శుభాకాంక్షలు తెలిపారు.

## కొండూరు మాజీ సర్పంచ్ కొమ్మురాజు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి, మే 2 ,ప్రజా జ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తాజా మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి, శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన



రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు . అనంతరం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు మందపురి సతీష్ చేతికి గాయమై చికిత్స అనంతరంఇంటి వద్ద పొంది విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన ఇంటి వద్ద కలిసి ప్రమాదాన్ని గల కారణాలు అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్, ప్రధాన కార్యదర్శి పూసమదు నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తడిసి ముద్దయిన వరి ధాన్యం,మక్కలను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

**నేలమట్టమైన వరి..రాలిన మామిడి తోటలకు ప్రభుత్వం ఎకరాకు తక్షణ సాయంగా 50 వేలు అందించాలి**

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ..ములుగు జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెంకటాపూర్,గోవిందరావు పేట,ములుగు,తాడ్వాయి మండలాల్లో వరి ధాన్యం, మక్కలు,మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశానికి అన్నం పెట్టె రైతన్నకు ఇబ్బందులు తప్పడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో దాన్యం కొనుగోలు చేయక కల్లాలలో ఉన్న ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్దయిందని రైతులు వాపోతున్నారని పేర్కొన్నారు.రైతులను పట్టించుకునే నాధుడే లేడని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గాలి వానలతో ఇండ్ల పైకప్పులు లేచిపోయి నిరాశ్రయులైన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అర్హత గల పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లులను మంజూరు చేయాలి

**- అమ్ముకుంటున్నట్లు వస్తున్న వార్తలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలి**

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు**



**వాజేడు, మే 02, (ప్రజాజ్యోతి):** అధికార పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా అర్హత కలిగిన పేదలకే ఇందిరమ్మ ఇళ్లులను మంజూరు చేయాలని, సంక్షేమ పథకాలను, ఇందిరమ్మ ఇళ్ళను అమ్ముకుంటున్నట్లు వస్తున్న వార్తలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని సిపిఎం పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సంతపాకల సెంటర్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ విజయ కి అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం సర్వే నిర్వహించి సర్వే చేసిన లిస్టును పక్కనపెట్టి అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, ముడుపులు చెల్లించే వాళ్లకు మాత్రమే లిస్టులో పేరు పెడుతున్నట్లు వస్తున్న వార్తలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని, అసలైన పేదలను పక్కకు నెట్టి ఇళ్లు ఉన్న వాళ్లకు, ఆర్థిక బలం ఉన్నవాళ్ళకు అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇళ్లులను మంజూరు చేస్తున్నట్లు అనేక పుకార్లు గ్రామాల్లో వ్యాపిస్తున్నాయని, వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి అర్హత కలిగినటువంటి పేదలకు మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలని, అలా కాకుండా అధికార పార్టీ చెప్పిన వాళ్లకు మాత్రమే ఇళ్లలను మంజూరు చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని, ప్రజలను సమీకరించి పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని, అనేక రోజులుగా గ్రామస్థాయిలో అభ్యర్థుల ఎంపిక కోసం సర్వేల మీద సర్వేలు చేసి ఎంపిక విషయానికి వచ్చేసరికి ప్రజాప్రతినిధులు చెప్పారని, అధికార పార్టీ నాయకులు చెప్పారని, దొడ్డి దారిన లిస్టులు ఎంపిక చేస్తున్నారని మండల వ్యాప్తంగా లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని, ఈ పుకార్లపై పూర్తిస్థాయిలో సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, వ్యక్తుల వారీగా, పార్టీల వారీగా లబ్ధిదారులను చూస్తున్నారని, ఇది ఒక పార్టీకి సంబంధించిన సంక్షేమ పథకం కాదని, ఇది ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకమని, ఏ పార్టీలోఉన్న పేదలైన అర్హులవుతారని, కానీ నీ పార్టీ నా పార్టీ అంటూ కాంగ్రెస్ నాయకులు హేళన చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీలో పని చేసే వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది ఎంతవరకు సరైందికాదని, జిల్లా స్థాయిలో కొంతమంది అధికారులు వాళ్ళు ప్రతిపాదించిన పేర్లనే పంపాలని గ్రామీణ స్థాయిలో ఒత్తిడి చేస్తున్నారని, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకంలో మార్చారని, దీనికి అధికారుల సపోర్టు బాగాఉందని, ఇదే పద్ధతిలో లిస్టులు కనుక ఫైనల్ చేస్తే అభ్యర్థుల లిస్టు బయటకు వచ్చాక ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న పేదలు ఇంకా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకునే దుర్మార్గపు స్థితికి ప్రభుత్వాలు తీసుకొచ్చాయని, పేదలకు దక్కాల్సినటువంటి సంక్షేమ పథకాల ను కూడా ధనవంతులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వాలు, అధికారులు మారాలని, ఇలాచేస్తే కమ్యూనిస్టు పార్టీలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించారు.

**వస్తున్న పుకార్లను నమ్మకండి ఎంపిడీఓ విజయ**

వినతి పత్రం ఇచ్చిన అనంతరం స్పందించిన ఎంపీడీఓ విజయ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో దర్యాప్తు ఇంకా జరుగుతుందని, ఒకటికి రెండుసార్లు అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు చేస్తున్నామని, అభ్యంతరాలు వస్తే పరిశీలిస్తామని, అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేటట్లు చూసేందుకే మేము ప్రయత్నం చేస్తున్నామని, వస్తున్న పుకార్లను నమ్మొద్దని వారు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జెజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబు, గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల సౌమ్య, బత్తుల సంతోష్, తోలేం ముత్తయ్య, వేదం రమాదేవి, శాంతకుమారి, టింగ లింగయ్య, పూనెం కృష్ణ బాబు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**ఐనవోలు, మే 2 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా అయినవోలు మండలం కొండపర్తి గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు చాడ మరియా (సురేఖ) ఆదేశాలతో మండల నాయకులు ఆరూరి కుమారస్వామి, బర్ల ఏలి యా ఆధ్వర్యంలో కొండపర్తి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీ లో అధ్యక్షులుగా బొక్కల నారాయణ, ఉపాధ్యక్షులుగా చంద్రమౌళి ప్రధాన కార్యదర్శులు, కమిటీ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది...

## గురుకుల ఇంటర్ టాపర్ అశ్వితని సన్మానించిన జిల్లా కలెక్టర్

**రాయపర్తి, మే 2 ప్రజా జ్యోతి.**



ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో జి అశ్విత 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి వరంగల్ జిల్లా లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల లో అధిక మార్కులు సాధించింది. రాయపర్తి గురుకుల కళాశాలలో టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి అశ్వితను కలెక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించారు. గురుకులాలలో ప్రవేటు కళాశాలలకు దీటుగా విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సత్య శారద భోజనం చేశారు.కళాశాల టాపర్గా నిలిచిన జి అశ్విత కు కలెక్టర్ చేత సన్మానం పొందడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, సంధ్యారాణి, ప్రిన్సిపాల్ సరిత, కల్పన అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెనుగోలు కాలనీ గ్రామంలో వైద్య సర్వే

**వాజేడు, మే 02, ప్రజాజ్యోతి:**



ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ల ఆదేశాలతో ఎంపిఓ శ్రీకాంత్, గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్, వాజేడు పిహెచ్సి వైద్యాధికారి మధుకర్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాజేడునాగారం గ్రామపంచాయతీ పరిధిలోని మలేరియా కేసులు నమోదైన పెనుగోలు కాలనీ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో వైద్య సర్వే చేసిన అనంతరం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎండ తీవ్రత వలన వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు వెంకటరమణ, కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు శాంత కుమారి, లక్ష్మి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ..

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి**

**నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**

**భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**




**వరంగల్ బ్యూరో, మే 02 (ప్రజాజ్యోతి)::** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు..

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ బ్యూరో, మే 02 (ప్రజాజ్యోతి)::** రేపు ఆదివారం రోజున జరగనున్న నీట్ పరీక్ష జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ చేయనున్న ఏర్పాట్లు, భద్రత, తదితర అంశాలను గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. రేపు 4వ తేదీ (ఆదివారం) న జరిగే నీట్ పరీక్ష జిల్లాలో జవహర్ నవోదయ స్కూల్ మామూనూరు లో ఒక పరీక్షా కేంద్రంను కేటాయించడం జరిగిందని, పరీక్షను 240 మంది అభ్యర్థులు రాయనున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 అనుమతిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు. 1:30 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని, ఆ తరువాత పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని పేర్కొన్నారు. ఈ పరీక్ష 4వ తేదీన (ఆదివారం) మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ హాజరు, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకొంటున్నట్లు. పరీక్ష రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తమ వెంట తీసుకురావద్దన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని, అదనంగా మరొక ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా అభ్యర్థులు లేటెస్ట్ ఫోటో ఉన్న ఐడి ప్రూఫ్ లను తెచ్చుకోవాలని కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు.

## నేడు కల్లెడ గ్రామంలో విద్యుత్ నిలిపివేత




**- విద్యుత్ ఏ.డి.ఈ తిరుపతి**

**పర్వతగిరి,మే 03 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శనివారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏ.డి.ఈ తిరుపతి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల కొమ్మలు లెవెన్ కె.వి తిగలకు తగలడం ద్వారా విద్యుత్ అంతరాయం కలిగి వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి చెట్ల కొమ్మలు కొట్టే కార్యక్రమం చేపడుతు న్నామని దీనికి గ్రామస్తులు వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.

## సనాతన హిందూ సేవా సమితి వారి ఔదార్యం

**వరంగల్ సిటీ, మే 2 (ప్రజాజ్యోతి):**



నిస్వార్థమైన సహాయం దైవత్వంతో సమానం...మనం చేసే చిన్న సహాయం వలన ఈ ప్రపంచం ఏమీ మారిపోదు కానీ సాయం పొందిన వారి జీవితం ఖచ్చితంగా మారుతుందని తెలియజేస్తున్నారు సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు. చిన్న వయసు లోనే భర్త చనిపోయి ముగ్గురు పిల్లల పోషణ, చదువులు భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నగరంలోని గరీబ్ నగర్ ప్రాంతానికి చెందిన పేద మహిళ ప్రతాపగిరి సరోజన కుమారుడు ప్రతాపగిరి సాయి కి పదవ తరగతికి సంబందించిన వర్క్ బుక్స్ నోట్ బుక్స్ ను, బ్యాగ్ ను సనాతన హిందూ సేవా సమితి గ్రూప్ సభ్యులు శుక్రవారం సదరు విద్యార్థి కీ అందించడం జరిగింది. కార్యక్రమంలో సనాతన హిందూ సేవా సమితి గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నరేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, సలహాదారులు అంచూరి వేణుగోపాల్, ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, దుబ్బ సుమిత్, వైట్ల నాగరాజు, దీకొండ అమర్నాథ్, మేకల శశికాంత్, మాలోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

**స్ఫూర్తి కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం టాపర్లకు దావత్ ఏర్పాటు చేసి వారితో**

**భోజనం చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ బ్యూరో, మే 02 (ప్రజాజ్యోతి)::**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి ప్రోత్సహించుటకు గాను ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దావత్ ఇస్తానని చెప్పిన క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులను జ్ఞాపికలు, శాలువలతో ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ టాపర్లు, వారి తల్లిదండ్రులు అసాధారణమైన ప్రతిభ కనబడుచుటకు కష్టపడి సాధించిన లక్ష్యం, అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తరఫున అందించవలసిన సాయం తప్పకుండా అందిస్తామని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహిస్తూ వాళ్ళను ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పిల్లలకు భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొనుటకు జిల్లాలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అపార అనుభవం కలిగిన వారితో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందున 10వ తరగతి ఉత్తీర్ణత లో గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకు రాగలిగామని అన్నారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం..

**- కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం**

**- లారీల కొరత కారణంగా పేరకపోయినా ధాన్యం రాశులు**

**- ఆందోళనలో పలు గ్రామాల అన్నదాతలు**



**మరిపెడ,మే02(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోశుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల భారీ వర్షానికి అపార నష్టం వాటిల్లింది.మండలంలో ఏర్పాటుచేసిన ఐకెపి,పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి.లారీల కొరత కారణంగా కొనుగోలు కేంద్రాలలో పెద్ద ఎత్తున ధాన్యం రాశులు పేరుకుపోయాయి. కాంటా పెట్టిన వందలాది ధాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి. ఆరు కాలం కష్టపడి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కుప్పనూర్చి తీర అమ్ముకునే సమయంలో దాన్యం తడిసిపోవడంతో బాధిత రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. మండలంలోని వీరారం గ్రామంలో పలువురు రైతులు గత నెల 13వ తారీకున కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకొచ్చారు.మార్చరైజ్ రావడం లేదని కొద్ది రోజులు,తూకం వేయడానికి బస్తాలు లేవని మరికొద్ది రోజులు, వీర ధాన్యంతోకం పెట్టినాక గత వారం రోజులుగా లారీలు రావడంలో ఆలస్యమైంది.దీంతో తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి ధాన్యం రాశులతో పాటు తూకం వేసిన బస్తాలన్నీ కూడా తడిసిపోయానే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను అమ్ముకోవాలన్న ఆత్రుతతో సుమారు 20 రోజులుగా పడిగాపుల కాస్తున్నామన్నారు.అయినప్పటికీ సంబంధించిన అధికారుల అలసత్వం, నిర్వాహకుల నిర్లక్ష్యం తోడై కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి పోవడానికి కారణమైందని రైతులు ఆరోపించారు. ధాన్యం తడిసిన రైతులు కొనుగోలు కేంద్రంలోని ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోజుకు రెండు లారీల చొప్పున ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని,లేనియెడల అకాలంగ కురిసే భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యే పరిస్థితి దాపురించిందని పలువురు రైతులు తమ గోడును విలేకరుల ఎదుట వెల్లబోసుకుంటున్నారు.

# ఈదురు గాలుల బీభత్సం

**నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించిన : మాజీ కౌన్సిలర్**

**నర్సంపేట, ప్రజాజ్యోతి**
నిన్న రాత్రి వచ్చిన బీభత్సమైన గాలి దుమారం భారీ వర్షం కారణంగా నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ లో చెట్టు మండల విరిగి విద్యుత్ లైన్ల పై పడటంతో మూడు విద్యుత్ పోల్స్ విరిగి కరెంటుకు అంతరాయం కలుగగా మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించడం జరిగింది. మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ విద్యుత్ ఏ ఈ భాస్కర్ లైన్మెన్ రాజు లా పర్యవేక్షణలో విద్యుత్ కాంట్రాక్టర్ వల్లాల రాజేందర్ నూతన విద్యుత్ పోలను ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండెం రతన్ కుమార్, వేముల సారంగం గౌడ్ ఉత్తంకుమార్, పాల్గొన్నారు.



# టెన్త్ లో సిల్వర్ క్రౌన్ హై స్కూల్ ఉత్తమ ఫలితాలు




**వరంగల్‌సిటీ,మే02(ప్రజాజ్యోతి):**
:నగరంలోని రంగశాయిపేట తిమ్మాపూర్ క్రాస్ వద్ద గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ కూచన కవిత తెలిపారు. మొత్తం 600 కు గాను సిహెచ్ అభినవ్ 558, సిహెచ్ నక్షత్ర 549, వి మణిదీప్ 543, పి సుస్మిత 540, అలాగే ఇంకా 9 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 100కు 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించినట్లు తెలిపారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు విశాలమైన ఆట స్థలాలు, డిజిటల్ క్లాస్ రూమ్ లు, నిరంతర పర్యవేక్షణతో విద్యార్థుల నైపుణ్యాలు పెంచుతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు మరియు పోటీ పరీక్షలలో సైతం రాణించేలా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫలితాలు రావడానికి కారణమైన పాఠశాల అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ మరియు బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**వాజేడు, మే 02, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ల ఆదేశాలతో వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల పెద్దగంగారం గ్రామంలో వైద్య సిబ్బంది సికిల్ సెల్ అనీమియా(కొడవలి ఆకారంలో రక్త కణం) వ్యాధి నిర్ధారణ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. అనంతరం హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి అనేది ఒక వారసత్వ రక్త రుగ్మత, ఇది రక్త కణాలను కొడవలి ఆకారంలో మార్చడానికి కారణం అవుతుంది, ఇది హిమోగ్లోబిన్ అనే ప్రోటీన్ లోపం వల్ల వస్తుంది, మన శరీరం మొత్తం రక్త ప్రసరణ జరగాలంటే సాధారణంగా రక్త కణం డబుల్ డంబెల్ ఆకారంలో ఉంటుందని, కానీ కొన్ని ప్రతికూల పరిస్థితులు,జన్య పరమైన మార్పుల వలన కణం యొక్క ఆకారము పూర్తిగా మారిపోయి అర్ధ చంద్రాకారం(కొడవలి) ఆకారంలో తయారవుతుందని, దీనివలన రక్తప్రసరణ సాఫీగా జరగక అడ్డుపడుతూ ఉంటుందని, రక్త శాతం ఎప్పుడు తక్కువగా ఉంటుందని, అలాగే ఎముక మజ్జలో రక్తం తయారవడం(ఉత్పత్తి అవడం) జరగదని, కొడవలి ఆకారంలో ఉండే కణ వ్యాధి వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఎంతమందికి ఉన్నాయో తెలుసుకునేందుకు పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఏఎన్ఎం సుమలత, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ కుమ్మరిగూడెంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం




**వర్ధన్నపేట, మే 2 (ప్రజా జ్యోతి) :**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం, రామోజీ కుమ్మారిగూడెం తండా గ్రామములో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రం ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేయబడిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు దొడ్డ రకం ధాన్యానికి 2300/- లకు అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని 2320/- కు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/- బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది కావున రైతులెవ్వరు మధ్యదళారులకు అమ్ముకోని మోసపోవద్దు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమశాతం 17% ఉండే విధంగా చూడాలని అలాగే 41 కేజీలతో మాత్రమే రైతుల నుంచి ఐకెపి కొనుగోలుదారులు కాంటాలు నిర్వహించాలని సూచించారు. 41 కేజీల కంటే అధిక తూకంతో కాంటాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన అనంతరం వాటిని తడవకుండా చూసుకునే బాధ్యత ఐకెపి కొనుగోలుదారులదేనని వారు అన్నారు. అదేవిధంగా ఖరీదు చేయబడిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలు ఎప్పటికప్పుడు లిఫ్ట్ చేసి గోదాములకు తరలించాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, కట్రియాల దేవస్థానం చైర్మన్ కట్ట వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, మహిళ మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉప్పునూతుల రాములు, బండారి సతీష్ గౌడ్,మాజీ సర్పంచ్ భూక్యా మంగ్య ,మాజీ సొసైటి డైరెక్టర్ భూక్యా మల్లు నాయక్,నాయకులు భూక్యా శంకర్ నాయక్,భూక్యా చిన్న శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**రాయపర్తి ,మే 2 ,ప్రజా జ్యోతిః**పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ,ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ం ా య ు ఎ ి మండలం,గట్టికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెవ్వు కాశినాథం కుమార్తె నిశ్చితార్థ వేడుక వారి స్వగృహంలో శుక్రవారం



ఘనంగా జరుగగా వేడుకల్లో పాల్గొని,శుభాకాంక్షలు తెలిపిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు వర్దన్న పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి మండల నాయకులు ఎనగందుల మురళి,ఎండీ నాయిమ్ మాజీ మండల మహిళా అధ్యక్షురాలు ఊగా మునితమరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల మత రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## వరంగల్ జిల్లా విజిలెన్స్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ

**రాయపర్తి, మే 2 ప్రజా జ్యోతిః**




కులమత రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వరంగల్ జిల్లా విజిలెన్స్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ మహేందర్ మాదిగ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భం గా తాసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావర్ధన్నపేట సిఐ,ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ సభ్యులు మరియు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిరు మహేందర్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవం అయినటువంటి పెద్దమ్మ తల్లి పండుగలో ముదిరాజు కులానికి చెందిన భీమని నరేందర్ కుమారులు భీమని రాజు రాకేష్ ఇద్దరు అన్నదమ్ములు ముదిరాజ్ కులానికి చెందినవారు వారిద్దరూ ఎస్సీ మాదిగ దళిత కుటుంబానికి చెందిన ఆడబిడ్డలను ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది .మీరు మాదిగ కులానికి చెందిన అమ్మాయిలను చేసుకున్నారు కాబట్టి వారు దేవాలయ ప్రవేశం చేయరాదని ఆ కుల పెద్దలు అడ్డుకున్న విషయమై ఆ రోజే సంబంధిత ఎస్సై మరియు ఎంఆర్పిఎస్ నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి కుల పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేసి దేవాలయ ప్రవేశం చేయించడం జరిగింది.

ఈ విషయం పై గ్రామ ప్రజలను అవగాహన పరుచుటకై శుక్రవారం రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది వారి సారాధ్యంలో ఈ గ్రామానికి చేరుకొని సివిల్ రైట్స్ డే పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా ఈ గ్రామంలో ఉండబడిన అన్ని కులాలు మతాలు కలిసి మెలిసి ఉండాలని వారు మాట్లాడడం జరిగింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ఈ దేశానికి అందించి ఈ దేశానికి ఆదర్శవంతంగా నిలవడం జరిగింది ఈ రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అంశాలు చేర్చి అందరూ సమానులే ఒక కులం ఎక్కువ మరొక కులం తక్కువ ఇలాంటి భేదాలు లేవని అందరూ సమానంగా జీవించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పడం జరిగింది ఈ కుల వివక్షత పోవాలని కులాంతర వివాహాలు చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలబడాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాయడం జరిగింది ఇకనుండి ఎవరైనా కులం పేరుతో రెచ్చగొట్టే వారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది ఇకనైనా ఈ గ్రామంలో ఉండబడిన అన్ని కులాల ప్రజలు కలిసిమెలిసి సోదరా భావంతో ఒకరినొకరు గౌరవించుకోవాలని అందరూ సమిష్టిగా ఉండాలని మరియు ప్రతి ఒక్క మీ మీ బిడ్డలను చదివించాలని చదువు ద్వారానే ఈ సమాజ మార్పు జరుగుతుందని చెప్పడం జరిగింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదివిన మూలంగానే ఈ దేశానికి రాజ్యాంగం అందించడం జరిగింది. కాబట్టి మీ మీ బిడ్డల భవిష్యత్తు మారాలంటే కష్టపడి చదివించి ఉన్నత ఉద్యోగాలు పొందుతారని ఆశిస్తున్నాంఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాయపర్తి ఎంపీడీవో కిషన్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ మాదిగరాయపర్తి ఎక్స్ ఎంపిటిసి రామచంద్ర మాదిగ అయిత రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అయిత జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ రాయపర్తి మండలం అధ్యక్షులు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ పెద్దమనిషియాకయ్య మాదిగ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుయాకయ్య మాదిగ టెక్నికల్ అసిస్టెంట్నాగరాజు మాదిగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుసీనపల్లి రమేష్ మాదిగ దిలీప్ మాదిగ కారోబార్ సురేష్ మాదిగ ఏఎన్ఎం ఆశ వర్కర్లు డీలర్లు హై స్కూల్ హెచ్ఎం గ్రామ ప్రజలు మహిళలు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శ్రీరామానుజులు

## వికాస తరంగిణి ఉమ్మడి నర్సంపేట శ్రీ వెంకటేశ్వర ఆలయము



**నర్సంపేట, ప్రజాజ్యోతిః**

నర్సంపేట శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉమ్మడి నర్సంపేట వికాస తరంగిణి శ్రీ వెంకటేశ్వరా ఆలయం వారి సౌజన్యముతో భగవత్ శ్రీ రామానూజుల 1008 జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి, అర్చకులు ముడుంబై రామానుజ చార్యులు ఆలయ చైర్మన్ శ్రీ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి వారి కార్యవర్గం, మహిళలు భక్తులు ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం జరిగింది, ఆనంతరం విశ్వరూప ధర రామానూజ వారి చిత్రపరముతోదాస్యం. రంగనాథ స్వామి మరియు భక్తుల మధ్య ఘనంగా జరిగింది, ఇట్టి కార్యక్రమంలో అర్చకులు రామానుజాచార్య మాట్లాడుతూ దళిత వర్గం అనేది తేడా లేకుండా వెయ్యేండ్ల క్రితమే దైవాన్ని దర్శించుకునే అవకాశం కల్పించిన మహోన్నతుడు,విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించటం.రామానుజులు తన జీవితకాలంలో విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని బలంగా ప్రతిపాదించడం, పలు ఆలయాల్లో మూర్తులను విష్ణు సంబంధమైన విగ్రహాలుగా నిరూపించడం, ఎన్నో ఆలయాలకు సుస్పష్టమైన ఆగమ విధానాలు, పరిపాలన పద్ధతులు ఏర్పరచడం వంటి కార్యకలాపాలు నిర్వహించి విస్తృత పర్యటనలు, వాద ప్రతివాదాలు చేశారు, ప్రపంచానికి భక్తులకు దైవమార్గం ఇలా ఉంటుందని చెప్పారు, ఒక పనివల్ల పదిమందికి మేలు జరుగుతున్నప్పుడు, తమకు కీడు జరిగినా, పదిమందికి జరిగే మేలుకై, తమ కీడును లెక్కచేయవలసిన అవసరం లేదు. సమాజ శ్రేయస్సు ముఖ్యం కానీ వ్యక్తిగత శ్రేయస్సు కాదు అని నిరూపించిన మహానుభావాడు మన రామానుజుల వారు, ఆనంతరం, అందరూ సౌభాగ్యముగా ఉ%శీ%డాలని ఈనాడు జరిగే ఉగ్ర దాడిని కండిస్తూ అందరూ భాగస్వాములు అవ్వాలని అపుడే జాతికి మనం చేసే మంచి పని అని శ్రీ రామానుజుల వారి ఆశయం మనము నేరేవేరుద్దాం అని చెప్పారు ఆనంతరం తీర్థ ప్రసాద వితరనతో కార్యక్రమం ముగిసింది.. కార్యక్రమం లో నర్సంపేట భక్తులు మహిళలు వికాస తరంగిణి బాధ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# మృతురాలు కుటుంబానికి బియ్యం అందజేసిన అంబేద్కర్ యువజన సంఘము

**గణపురం ప్రజాజ్యోతి మే 02:** గణపురం మండల కేంద్రంలో అంగడి బజార్ ఎస్సీ కాలనీలో ఇటీవలే బోట్ల ఆగమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులు బొట్ల సతీష్ బొట్ల సుధాకర్ బొట్ల అనసూయ లకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంజపెల్లి రవికుమార్ మల్యాల రవి రొంటాల నరేష్ గద్దం సంతోష్ పోతుగల శంకర్ పాల్గొన్నారు.



# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా.

## కంచనపల్లి సొసైటీ చైర్మన్ గా అయితే జయరాములు గుప్తా.

## -కడియం శ్రీహరిని విమర్శిస్తే రాజయ్యకు పుట్టగతులు ఉండవు



**రఘునాథపల్లి, మే 2 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి మారుపేరుగా ఉన్న కడియం శ్రీహరి ని విమర్శించే నైతికకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు లేదని కడియం శ్రీహరి ని విమర్శిస్తే మీకు పుట్టగతులు ఉండవని ప్రజలు నిన్ను తరిమి కొడతారని.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా.. రా ఎక్కడ టైం ఇస్తావ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాలు విరిచారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోకంచనపల్లి గ్రామంలో సింగిల్ విండో నూతన చైర్మన్గా కంచనపల్లి డైరెక్టర్ మాజీ చైర్మన్ అయితే జయరాం గుప్తా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా పూలమాలతో సన్మానం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడురాంబాబు మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ రవి గౌడ్.. మాజీ జెడ్పిటిసి మాజీ బొల్లం అజయ్ పాల్గొన్నాని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధికి చిరునామాగా నిలిచిన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే నైతికకు మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నాయకులకు లేదని వారు ఘాటుగా విమర్శించారు అభివృద్ధిపై ఎక్కడ సిద్ధం టైం చెప్పండి మేము రఘునాథ పెల్లిలో జరిగిన అభివృద్ధిపై ఎక్కడ టైం ఇస్తే అక్కడ మీకు చర్చకు సిద్ధమని వారు హెచ్చరించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ తాటికొండ రాజయ్య వారు విమర్శించారు. రాష్ట్రంలోనే ఉపముఖ్యమంత్రి పదవిని కోల్పోయినచేసిన చరిత్ర నీదని వారు అన్నారు. అయ్యా రాజయ్య మీరు టైం ఇవ్వండి మేం సిద్ధం మా అభివృద్ధి ఏమిటో మీకు చూపిస్తాను మీరు మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పుణ్యాన ఎమ్మెల్యేగా గెలిచారు కానీ మూడు సార్లు ఓడిపోయిన చరిత్ర నీది పార్టీ మారిపోయిన చరిత్ర నీది అయ్యా ఇప్పటికైనా విమర్శలు మానుకో కడియం తో పెట్టుకుంటే ప్రజలు తరవి కొడతారు అని హెచ్చరించారు. త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల్లో మిమ్మల్ని గ్రామాల్లో రాకుండా ప్రజలు తరిమి కొడతానని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అయితే జయరాములు జిల్లా నాయకులు. రాపోలు రామ్మూర్తి . మనోహర్. మార్కెట్ డైరెక్టర్ సిద్దులు. మల్లేశు. తోటకు రమేష్. బాష్మియా, రంగోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ మృతులు జంగా మౌనిక, నవ్యలత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ చేయూత




**కొత్తగూడ మే 2 ప్రజాజ్యోతి.** కొత్తగూడ మండలంలోని దుర్గారా%శీ% గ్రామానికి చెందిన జంగా సంపత్ జంగా ఎల్లయ్య వారి కుమార్తెలు మౌనిక, నవ్యలత ఇటీవల కొత్తపల్లి సమీపాన ద్విచక్ర వాహనంపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు వారి కుటుంబాలకు దశదినకర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క సూచనల మేరకు దుర్గారం గ్రామంలో విద్యార్థినిల దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని చిన్నారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుసుంకరబోయిన మొగిలి యాదవ్,మాజీ జడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్ . బానోతు విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ.జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల అధ్యక్షులుకాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్.ఇరుప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వల్లపు రంజిత్ జిల్లా నాయకులు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు సోలేం వెంకన్న మండల నాయకులుకే ఉపేంద్ర చారి మండల బ్లాక్ నాయక్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడ ప్రజలకు కృతజ్ఞతలు..!

## -లంబాడ భాష లిపి రైటర్ ధరావత్ సాంబ నాయక్



**సంగెం,మే02(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని లంబాడి భాష గ్రామపంచాయతీలు తీర్మానం చేసి 52 జాతులు లంబాడ భాష పదాలను ఆమోదించినందుకు శుక్రవారం రోజున లంబాడా భాష లిపి వైటర్ ధారావత్ సాంబ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ధారావత్ సాంబ నాయక్ మాట్లాడుతూ..లంబాడీ భాష పరంగా గ్రామపంచాయతీలు తీర్మానం చేసి వాట్సాప్ నంబర్ 9618940595 కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదువేల లంబాడి గ్రామపంచాయతీలు ఉన్నాయని గ్రామాలలో కారోబార్లు సెక్రటరీలు సర్పంచులు లంబాడ భాషను ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని ధరవత్ సాంబ నాయక్ ఒక ప్రకటనలో కోరారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ 53 వేల ఆర్థిక సాయం



**కొత్తగూడ మే 2 ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పెగడపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో దుర్గారా%శీ% గ్రామానికి చెందిన జంగ సంపత్– ఎల్లయ్య వారి కుమార్తెలు మౌనిక, నవ్యలత టూవీలర్ ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో ఇటీవల మృతి చెందరు వారి కుటుంబాలకు దశదినకర్మ సందర్భంగా ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి సూచనల మేరకు వారి దిశదినకర్మ కార్యక్రమానికిమండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని 53000 రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో ఒడిస్ ఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దేసిడి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేణు యాదవ్ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, ఢిల్లీ మోహన్ రావు,రమేష్, గజ్జి కొమురెల్లి సంతోష్ ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్లే కేంద్రం జన, కుల గణనకు నిర్ణయం

## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి



**వరంగల్ సిటీ, మే 02(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణన, కులగణన చేపడుతామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర చేసి 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా నిరుపేదలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉండడానికి కారణం తెలుసుకొని దేశంలో కులగణన చేస్తానని మాట ఇచ్చినాడు. ఆ మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణన ను చేసి సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుంది. దేశవ్యాప్తంగా కుల గణన కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి వస్తున్న మద్దతును చూసి కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి పూనుకోవడం శుభ పరిణామం అని అన్నారు. కులగణన క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకి లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

## ఈనెల 14న రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్న సుందరీమణులు

**- వివిధ దేశాల సుందరీమణుల రామప్ప సందర్శనకు ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేయాలి**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14న ములుగు జిల్లా పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14న రామప్ప సందర్శన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర.జిల్లా ఎస్పీ శభరీష్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జీ,సంపత్ రావులతో కలిసి సంబంధిత అధికారులతో సందర్శన ఏర్పాట్లు,భద్రత,పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి రామప్ప హరిత కాకతీయ హెూటల్ కు చేరుకుంటారని,అక్కడ వారికి స్వాగతం కార్యక్రమం ఉంటుందన్నారు.వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు.హరిత కాకతీయ నుండి రామప్ప దేవాలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకుంటారని,ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని,ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలని అన్నారు.అక్కడ ఫోటో షూట్,వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు.ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి,పోలీస్,పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు.యునెస్కో గుర్తింపు పొందిన దేవాలయం సందర్శన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు,డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు.అంతకుముందు మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు.మంగపేట మండల మల్లూరు గ్రామం లోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మే 8 నుండి 17 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ..మే 8 నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని,పారిశుద్ధ్యం, త్రాగునీటి ఏర్పాటు చేయాలని,పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని,పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు.లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్,డిఎస్పీ రవీందర్,సంబంధిత శాఖల జిల్లా అధికారులు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కులగనన నిర్ణయం చరిత్రత్మకం

**మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షులు దీపక్ పటేల్**

**గణపురం ప్రజాజ్యోతి మే 02:** గణపురం మండల కేంద్రం లో మాట్లాడుతూ కులగనన నిర్వహించడం చరిత్రలో మిగిలి పోయే నిర్ణయం అని దీపక్ పటేల్ అన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంవత్సరాల కలను నిజం చేసి భారతదేశ వ్యాప్తంగా కులగనన చేయడం శుభపరిణామం అని కొనియాడారు బీసీ లు ఇకనైనా ఆర్థికంగా, రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో గండు రమేష్ పటేల్ జంగిలి శ్రీనివాస్ పటేల్ బోట్ల శ్రీనివాస్ పటేల్ మండల మున్నూరుకాపు సంఘము సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి

**- అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి**

**- విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**- పంచాయతీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో విద్యా,వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని,విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవతరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ఇంటర్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని కోరారు.ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలన్నారు.పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.రానున్న విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు.విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని,ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని,విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు.ఎంతచదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం,ఇతరులను గౌరవించడంనేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పు దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని,జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ముందుకు పోతున్నామని తెలిపారు.చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పిహెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు.రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచేవిధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ముందుగా జిల్లాలోని తాడ్వాయి,జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతుండడం చూసి మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాలను ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చరర్లు సన్మానించారు.అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యను అభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 మంది విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు. ఐటిడిఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ లో ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం,డిడి పోచం, ఎస్ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు,లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల కౌలు రైతుల ఆవేదన

**ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి**



**గణపురం ప్రజాజ్యోతి మే 02:**

గణపురం మండల కేంద్రంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి చేతికి అంది వచ్చిన పంట పొలాలు నీట మునిగి కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గణపురం మండలానికి చెందిన కౌలు రైతు గుర్రం తిరుపతి గౌడ్ అనే రైతు 10 ఎకరాల లో వరి పంట సాగు చేయడం జరిగింది మొన్న కురిసిన అకాల వర్షం కారణంగా వరి పంట మొత్తం నీట మునిగి నష్టం వాటిల్లిందని కౌలు రైతు ఆవేదన వ్యక్తం తెలిపాడు కౌలు రైతులు పంట పొలాలకు ఎంతో పెట్టుబడింది పెట్టి కష్టపడి పండిస్తున్న పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం వల్ల నష్టాలు జరిగే కౌలు రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి అందక అప్పుల పాలు అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వం కానీ అధికారులు గానీ కౌలు రైతులను ఆదుకోవాలి అని తెలిపారు.

## బుద్దారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గణపురం ప్రజాజ్యోతి మే 02:** గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో భాగ్యలక్ష్మి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ పీపీసీ సెంటర్ ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగపెల్లి భాస్కర్ వివో అధ్యక్షులు బిక్కినేని రజితలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నారాయణ సీసీ ఇంకెషావలి బాబా సభ్యులు బియ్యాల కవిత. అల్లెపు మంజుల. మల్లెవెని పుష్పలిల. వివో ఏ పద్మ.విజేందర్. రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం అందించాలి**

**మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి మే 02:** ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం అందించాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూలిషరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్లు రైతులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షం కారణంగా మండలంలో వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంట చేతికచ్చే సమయానికి రైతులపై పకృతి విలయతాండవం చేసిందని, రెండు రోజులుగా కురిసిన వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం ఈ పరిస్థితులను విపత్తుగా పరిగణలోకి తీసుకొని నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు.జిల్లా అధికారులు, జిల్లా మంత్రి చొరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్



**సంగెం/గీసుగొండ,మే02(ప్రజాజ్యోతి):** జనాభా లెక్కలతో పాటు కులగణన చేస్తామని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్ అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా తిరిగి ప్రజల స్థితిగతులను తెలుసుకున్నారని,ఎవరికి ఎంతో వారికంత రిజర్వేషన్లు దక్కాలని అప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని,పార్లమెంటులో తనగలమెత్తారని,కులగనన చేయాలని దేశం నలుమూలల అన్ని రాష్ట్రాలలో వాణి వినిపించారని తెలిపారు.రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశంలో మొట్టమొదటిసారిగా కులగణన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించగా జనాభాలో బీసీలు 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని తేలిందని వీరికి రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ ఆలోచన కేంద్ర ప్రభుత్వం విదానంగా మారడం మాకు గర్వకారణమని ప్రభాకర్ అన్నారు.రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేసి కేంద్రానికి పంపించి ఏకంగా ఢిల్లీలో కులగనన చేయాలని ఢిల్లీలో ధర్నాలో కూర్చున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వానికి పీఎం మోడీకి రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైకల్యం శరీరానికి మాత్రమే,మనస్సుకు కాదు

**- దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఉపకరణాల పంపిణీ**

**- పంచాయతీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** వైకల్యం శరీరానికి మాత్రమే,మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కే.శిరీష అధ్యక్షతన స్త్రీ,శిశు,వయో వృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని వెంకటాపూర్,గోవిందరావు పేట మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను అంది%శీ%చే%శీ%దుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ..వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడంలో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారి కోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి,సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని,జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా మాట్లాడుతూ.. దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.దివ్యాంగులు ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు.అనంతరం ములుగు మండలంలోని ఇ%శీ%చర్ల గ్రామానికి చెందిన బళ్ల సంజయ్,గోవిందరావు పేట మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన నాగయ్య,పసర గ్రామానికి చెందిన కృష్ణ,కందికట్ల సాంబయ్య అనే 90శాతం వికలాంగత్వం కలిగిన ఈ నలుగురు దివ్యాంగులకు 2 లక్షల రూపాయల విలువైన బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్రవిచందర్,ఇతరశాఖలజిల్లాఅధికారులు,ప్రజాప్రతినిధులు ,దివ్యా%శీ%గుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# జనగణనతో పాటు కులగణన అభినందనీయం

**-మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**



**సంగెం,మే02(ప్రజాజ్యోతి):** దేశవ్యాప్త కులగనన చారిత్రాత్మక నిర్ణయం అని బిజెపి పార్టీ పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి(సీఎం) ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు హాజరై మాట్లాడుతూ...బీసీలకు ప్రధాని నరేంద్ర మోడీ ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా బీసీలను జెండాలు మోసే బానిసల్లాగానే రాజకీయ పార్టీలు చూసాయని కానీ భారతీయ జనతా పార్టీ మాత్రమే బీసీలకు రాజ్యాధికారం అందాలని,ప్రతి ఒక్క బీసీ రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో ఎదగాలని ఆశించి ఈ రోజున నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీకి రుణపడి ఉండాలని అన్నారు.భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడే పార్టీ అని అన్నారు.ప్రతి ఒక్క యువత నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని కోరారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని చెప్పారు.పరకాల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి యాదవ్,శేషాద్రి,సమ్మిరెడ్డి,కూతురు రాజు,పగడాల రాజు,ముల్క ప్రసాద్,జక్క చేరాలు యాదవ్,దేవేందర్ రెడ్డి,కుమార్,శ్యామ్,దోమల రవి యాదవ్,రెడ్డబోయిన సారమ్మ యాదవ్,జక్క అరుణ యాదవ్,అల్లం కుమారస్వామీ యాదవ్,గుండేటి పవన్ సాయి,శేఖర్,పాణి,రాజు,మురళీధర్,అనిల్,రమణ,బోగ కోటేశ్వర్,వీరేశం,గోపాల్,బుల్లబోయిన కుమారస్వామి,బాబు,చిర్రబాబు,భోగి,సంపత్,పోలబోయిన భద్రి,నంద్యాల సతీష్,గోనె ముకుందాం,నానవాస రాంబాబు,నాంపల్లి సంపత్,హనుమకొండ స్వామి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.